క్లుప్తంగా

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



కుంకుమార్చన నిర్వహిస్తున్న వెంకటరామయ్య

అడ్డతీగల: పవనగిరి క్షేత్ర పాలకుడైన అభయాంజనేయ స్వామి భారీ విగ్రహంతో పాటు సువర్చలా సమేత ఆంజనేయస్వామి వారికి మంగళవారం పవనగిరి వ్యవస్థాపకులు తణుకు వెంకటరామయ్య ప్రత్యేక పూజాధికాలు నిర్వహించారు.తొలుత భారీ అభయాంజనేయస్వామిని మంత్ర పుష్పాలతో ఆరాధించారు.అనంతరం సువర్చలాదేవి అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు.స్వామి వారికి సింధూరార్చన,నాగవల్లీ దళార్చనతో అష్టోత్తర పూజ చేశారు. డి.భీమవరం,అడ్డతీగల ప్రాంతానికి చెందిన భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

యూనిఫాం, షూ తప్పనిసరి



నెల్లిపూడి స్కూల్‌లో తనిఖీ చేస్తున్న ఎంఈవో

గంగవరం: విద్యార్థులు ప్రతి రోజూ యూనీఫాం, బూట్లు, టై వేసుకొని స్కూల్ వచ్చే విధంగా చూడాలని మండల విద్యాశాఖాధికారి వై.మల్లేశ్వరరావు ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం నెల్లిపూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, లూథరన్ ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలను ఎంఈవో తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల ఫేషియల్ హాజరు నమోదు, విద్యార్థుల హాజరు, జగనన్న కిట్లు వినియోగం పరిశీలించారు.

పదోన్నతి పొందిన ఉద్యోగికి సన్మానం



ఎర్రప్పదొరను సన్మానిస్తున్న తహసీల్దార్ శ్రీమన్నారాయణ, సిబ్బంది

గంగవరం : సీనియర్ అసిస్టెంట్ ఎర్రప్పదొర సేవలు అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని పదోన్నతులు పొందాలని తహసీల్దార్ శ్రీమన్నారాయణ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కంగల ఎర్రప్పదొర మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొంది అడ్డతీగల వెళ్తున్న సందర్భంగా మంగళవారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడారు. అనంతరం సత్కరించి, జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవీపట్నం ఇన్‌చార్జి తహసీల్దార్ పి.రామకృష్ణ, రీ సర్వే డీటీ రాంబాబు, ఎంఆర్‌ఐ జిలానీ బాషా, మండల సర్వేయర్ వీరప్పదొర తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంఈవోగా బాబూరావు



హుకుంపేట: ఇన్‌చార్జి ఎంఈవోగా సీహెచ్ బాబూరావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల మండలంలోని తాడిపుట్టు పంచాయతీ ఉర్రడ బొడ్డాపుట్టు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్తంభం పడి విద్యార్థిని మృతి చెందడంతో ఎంఈవో రామచంద్రరావును కలెక్టర్ సస్పెండ్ చేశారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యయుడిగా పని చేస్తున్న సీహెచ్ బాబూరావును ఇన్‌చార్జి ఎంఈవోగా నియమించారు.

615 మందికి రైతు భరోసా

గంగవరం : మండలంలో అర్హులైన 615మంది రైతుల ఖాతాల్లో వైఎస్సార్ రైతు భరోసా, పీఎం కిసాన్ మూడో విడత సొమ్ము జమ చేసినట్టు మండల వ్యవసాయాధికారి కె.విశ్వనాథ్ తెలిపారు. రైతు భరోసా కేంద్రాల్లో ఆ వివరాలు ప్రదర్శించినట్టు చెప్పారు. వివరాలకు రైతులు సంబంధిత వ్యవసాయ సిబ్బందిని సంప్రదించవచ్చని తెలిపారు.

ఘనంగా సైన్స్ దినోత్సవం



మాట్లాడుతున్న అరకు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భరత్‌కుమార్ నాయక్



పెదబయలు జెడ్పీ ఉన్నత పాఠశాలలో పుస్తకాలు పంపిణీ చేస్తున్న జగదీష్



పాడేరు డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టబ్బాయి



అనంతగిరి బాలికల ఆశ్రమంలో సైన్స్ టీచర్లను సన్మానిస్తున్న హెచ్‌ఎం మంగ,ఇతర టీచర్లు

సాక్షి,పాడేరు: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాలయాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ వనుము చిట్టబ్బాయి ఆధ్వర్యంలో సైన్స్‌డే నిర్వహించారు. విద్యార్థులకు క్విజ్‌తో పాటు పలు పోటీలు నిర్వహించారు.

అనంతగిరి: మండలంలోని అన్ని విద్యాలయాల్లో సైన్స్‌డేను మంగళవారం ఘనంగా జరిపారు.గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు,కొత్తూరు కేజీబీవీలోను విద్యార్థులు సైన్స్ నమునాలను ప్రదర్శించారు. మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల–2లో హెచ్‌ఎం మంగ ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవం జరిగింది.సైన్స్ టీచర్లు ఎస్.లక్ష్మి, పి.సత్యవతి, పి.వెంకటలక్ష్మిలకు హెచ్‌ఎం,తోటి ఉపాధ్యాయులు,విద్యార్థినులు దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు.

అరకులోయ రూరల్: స్థానిక ప్రభుత్వ బాలుర, మహిళా డిగ్రీ కళాశాలల్లో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వారం రోజుల పాటు నిర్వహించిన క్రీడా పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు భరత్‌కుమార్ నాయక్, రామకృష్ణ, అధ్యాపకులు పద్మలత, చలపతిరావు, సుజాత,పుష్పరాజు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: మండలంలో పలు పాఠశాలల్లో మంగళవారం సైన్స్‌దినోత్సవాన్ని నిర్వహించారు. మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎస్‌కె హరూన్, అధ్యాపకులు రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అధ్యాపకులు మహాలక్ష్మి, ఆనంద్, శ్రీనివాస్, పుష్ప,గోవింద్,రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.కొయ్యూరు గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్,కేజీబీవీలో ఎస్‌వో శాంతకుమారి, పెదమాకవరంలో హెచ్‌ఎం దేవేశ్వరరావు, రావణాపల్లిలో హెచ్‌ఎం మృదుభాషిణి,గురుకుల కళాశాలలో ప్రిన్సిపాల్ సత్యరాజ్, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు గోపాల్,సత్యనారాయణ,ప్రభుదాస్, మహేంద్ర,గీతాంజలితో పాలు పలువురు రామన్‌చిత్రపటం వద్ద నివాళి అర్పించారు.

సైన్స్ చదువు మాత్రమేకాదు.. ఆలోచన విధానం

పెదబయలు: సైన్స్ చదువు మాత్రమే కాదని అదొక ఆలోచన విధానమని సైన్స్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు సీహెచ్ జగదీష్ అన్నారు. మంగళవారం మద్రాస్ ఐఐటీ, సైన్స్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో సైన్స్ డే సందర్భంగా పెదబయలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఆశ్రమ బాలుర పాఠశాలల్లో పదోతరగతి విద్యార్థులకు సైన్స్ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం మద్రాస్ ఐఐటీ ప్రొఫెసర్ వి.శ్రీనివాస చక్రవర్తి రచించిన 34 సైన్స్ పాపులర్ పుస్తకాల సెట్లను ఉపాధ్యాయులు,విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు.అంతకు ముందు జి.మాడుగుల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో సీహెచ్ సునీల్, స్థానిక పాఠశాల హెచ్‌ఎం కె.క్రిష్ణవేణి,పాఠశాల ఉపాధ్యాయులు బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

డీఎడ్ కళాశాలలో...

రంపచోడవరం: స్థానిక ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో మంగళవారం జాతీయ సైన్సు దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డీడీ సీహెచ్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ సీవీ రామన్ జీవిత విశేషాలు తెలిపారు. ప్రిన్సిపాల్ ఎం .చినబాబు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 50 ప్రాజెక్టులను డీఎడ్ విద్యార్థులు ప్రదర్శించారు. ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు భాస్కర్ రావు, వెంకటలక్ష్మి, సామ్రాజ్యం, లక్ష్మణ్, శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి : వై.రామవరం మండలం గుర్తేడు గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలురు పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పాఠశాల హెచ్‌ఎం ఎ. సుందర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. శాస్త్రవేత జి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు పలు సైన్స్ ప్రాజెక్టులు నమూనాలను ప్రదర్శించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యకమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి.కిరణ్ కుమార్‌రెడ్డి, ఖె. ధనేశ్వర రెడ్డి, కె.రత్నారావు తదితరులు పాల్గొన్నారు.



గుర్తేడులో విద్యార్థులతో పాఠశాల సిబ్బంది



ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు అందజేస్తున్న డీడీ శ్రీనివాసు



మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో రామన్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ప్రిన్సిపాల్

వ్యాక్సినేషన్ తప్పనిసరి



వ్యాక్సిన్ వేయిస్తున్న జేవీవో అనురాధ

డుంబ్రిగుడ: గొర్రెలు, మేకలకు వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా వేయించాలని పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి గౌతమ్ తెలిపారు. పంచాయతీలో గొర్రెలు, మేకలకు పీపీఆర్ వ్యాక్సిన్‌ను మంగళవారం వేశారు. జేవీవో అనురాధ ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేసి రంగిలిసింగి పంచాయతీలో 613 గొర్రెలు, 912 మేకలకు, గుంటసీమ పంచాయతీలో 818 గొర్రెలు, 713 మేకలకు వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి గౌతమ్ మాట్లాడుతూ ముందస్తు చర్యల్లో భాగంగా ప్రతీ రైతు జీవాలకు వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. సర్పంచ్ సుబ్బారావు ఈ కార్యక్రమాన్ని పరిశీలించారు.

కాకరపాడు-కొయ్యూరు రోడ్డు మరమ్మతులకు నిధులు



సర్వే చేస్తున్న సిబ్బంది

కొయ్యూరు: కాకరపాడు నుంచి కొయ్యూరు వరకు పొడైన నాలుగు కిలోమీటర్ల రోడ్డుకు మరమ్మతులు చేసేందుకు రూ.24 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు మంగళవారం ఆర్‌అండ్‌బీ సిబ్బంది సర్వే చేశారు. కొద్ది రోజుల్లో పనులు చేపట్టనున్నట్టు ఆర్‌అండ్‌బీ జేఈ ప్రసాద్ మంగళవారం తెలిపారు.

టైలర్లకు అండగా ప్రభుత్వం



రంపచోడవరంలో టైలర్ల ప్రదర్శన



కూనవరంలో టైలర్లను సన్మానిస్తున్న సంఘం సభ్యులు

రంపచోడవరం: ప్రభుత్వం టైలర్లకు అండగా నిలిచిందని, రూ.10 వేలు ఇస్తోందని, అలాగే విద్యుత్ రాయితీ కూడా ఇవ్వాలని శ్రీ చైతన్య ప్రాథమిక టైలర్ల సహకారం సంఘం అధ్యక్షుడు గంగుల త్రిమూర్తులు కోరారు. రంపచోడవరంలో మంగళవారం టైలర్ల డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదర్శన జరిపారు. అనంతరం కుట్టు మిషన్ సృష్టికర్త విలియమ్స్ హోవే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. త్రిమూర్తులు మాట్లాడుతూ ప్రభుత్వం టైలర్లకు 200 యూనిట్ల వరకు విద్యుత్ రాయితీ ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన టైలర్లకు పింఛన్ ఇవ్వాలని కోరారు. టైలర్ జబ్బు వీరబ్రహ్మం దంపతులను సన్మానించారు. ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టైలర్లు అన్నపరెడ్డి వెంకటేశ్వరరావు, వి.మల్లికార్జునరావు, కె.వి. సత్యవేణి, ఎం.కళారాణి, అమోనియరాజు, కృష్ణ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: దర్జీలకు సీఎం వైఎస్ జన్‌మోహన్‌రెడ్డి ఏటా రూ.10 వేల ఆర్థిక సాయం అందించడమేకాక ప్రత్యేక గుర్తింపు ఇచ్చారని టైలర్ల యూనియన్ అధ్యక్షుడు నోముల శ్రీనివాస్‌రావు అన్నారు. ప్రపంచ టైలర్ల దినోత్సవం సందర్భంగా మంగళవారం శ్రీ విఘ్నేశ్వర సాయి టైలర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సచివాలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్, సీనియర్ టైలర్లు ఇమ్మంది సుబ్బారావు, మార్త నర్సింహారావులను సన్మానించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం



మాట్లాడుతున్న ఎంపీడీవో బాపన్నదొర

అడ్డతీగల: గ్రామసచివాలయాల పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ఎంపీడీవో కె.బాపన్నదొర అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం కార్యదర్శులు, ఏఎస్ఎంలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నిరంతరాయంగా మంచినీటి సరఫరా జరిగేలా చూడాలన్నారు. పారిశుధ్యలోపం,అనారోగ్య పరిస్థితుల నివారణలో వైద్యఆరోగ్య సిబ్బందితో గ్రామకార్యదర్శులు భాగస్వాములై చర్యలు తీసుకోవాలని సూచించారు. స్పందన కార్యక్రమాన్ని ప్రతి రోజూ మధ్యాహ్నం 3 గంటలకు తప్పనిసరిగా నిర్వహించి, వినతుల స్వీకరించాలన్నారు.ఫేస్ రికగ్నేషన్ యాప్‌ని ఉపయోగించి హాజరు నమోదుచేయాలని చెప్పారు. అడ్డతీగల ఐసీడీఎస్ సీడీపీవో దీప్తి మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్లలో తలెత్తే సమస్యల నివారణ,చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై గ్రామసచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈవోపీఆర్డీ చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

పునరావాస కాలనీలకు తరలించాలి



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో ఫణీంద్ర

వీఆర్‌పురం: మండలంలోని 41,15 కాంటూరులోని జీడిగుప్ప,తుమ్మిలేరు పంచాయతీల పరిధిలో సర్వే పూర్తి అయిన గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న ఆర్‌అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లించాలని, వారిని పునవారాస కాలనీలకు తరలించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజాప్రతినిధులు కోరారు.స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ఎంపీపీ కారం లక్ష్మి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో సభ్యులు పలు సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. మండలంలోని పెదమట్టపల్లి–కుందులూరు రహదారి నిర్మాణం ప్రారంభమై నెలలు గడుస్తున్నా అటవీశాఖ అభ్యంతరాలతో పనులు నిలిచిపోయాయని, సమస్యను పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు వాళ్ల రంగారెడ్డి, తహసీల్దార్ ఎస్.శ్రీధర్,ఎంపీడీవో ఆర్.ఫణీంద్ర ,ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు



స్పందన ఫిర్యాదులపై సూచనలు చేస్తున్న ఎంపీడీవో యాదగిరీశ్వరరావు

నాతవరం: స్పందన అర్జీలను యుద్ధప్రాతిపదికన పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీడీవో లోకుల యాదగిరీశ్వరరావు ఆదేశించారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొంతమంది స్పందన అర్జీలపై తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన కారణంగా చూపకుండా తిరస్కరించవద్దన్నారు. సచివాలయాల వారీగా బాధ్యతగా పని చేస్తే అధిక శాతం ప్రజల సమస్యలు క్షేత్రస్థాయిలోనే పరిష్కారమవుతాయన్నారు. సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సక్రమంగా అందేలా దృష్టి సారించాలన్నారు.

ఎమ్మెల్సీగా సుధాకర్‌ను గెలిపించండి



బెన్నవరంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



సూకురు ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు మత్స్యలింగం



బందపాలంలో ప్రచారం చేస్తున్న ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు,వైఎస్సార్‌సీపీ నాయకులు

విస్తృతంగా వైఎస్సార్‌సీపీ నాయకుల ప్రచారం

చింతపల్లి: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా మంగళవారం పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి విస్తృతంగా ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ బలపరిచిన సీతంరాజుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బెన్నవరం, కొత్తపాలెం పంచాయతీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనూషాదేవి, జెడ్పీటీసీ బాలయ్య, సర్పంచ్ సోమరత్నం, మండల పార్టీ అధ్యక్షుడు మోరి రవి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి,పాడేరు: సీతంరాజు సుధాకర్ గెలుపు కోరుతూ వైఎస్సార్‌సీపీ నాయకులు పాడేరు,అరకులోయ నియోజకవర్గాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. పాడేరు మండల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు,రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు తదితరులు డి.గొందూరు,వనుగుపల్లి పంచాయతీల్లోని ప్రచారం చేశారు.బందపాలం గ్రామంలో గిరిజన యువతతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు గబ్బాడి చిట్టిబాబు,వైస్ ఎంపీపీ కనకాలమ్మ,వ్యవసాయ సలహామండలి జిల్లా అధ్యక్షురాలు సరస్వతి,ఎంపీటీసీలు నరసింహమూర్తి,చిట్టమ్మ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామసత్యవతి,మాజీ మండల అధ్యక్షుడు కూడా సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ బలపరిచిన సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని స్థానిక జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం కోరారు. మంగళవారం మండలంలోని సూకురు, మెరకచింతల్లో ఆయన ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నైని సత్తిబాబు,సర్పంచ్‌లు దూసురు వెంకటరావు,తాంగుల మోహన్‌రావు,లక్ష్మయ్య,దుర్గం ఎంపీటీసీ సభ్యుడు కిల్లో సాంబ తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: ఉత్తరాంధ్ర పట్టభద్రుల స్థానానికి వైఎస్సార్‌సీపీ మద్దతుతో పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు, మత్స్యకొండం నాయుడు, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు ఎస్.వి.వి. రమణమూర్తి, వైస్ ఎంపీపీ కె.సత్యనారాయణ కోరారు. మండలంలో పలు గ్రామాల్లో సుధాకర్‌కు మద్దతుగా మంగళవారం ప్రచారం చేశారు. రచ్చపల్లి, గెమ్మెలి పంచాయతీలో మద్దులబంద, కులపాడు, వరిగెలపాలం, వంజరి పంచాయతీలో పినకిల్తారి, సరియా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వంజరి కన్వీనర్లు మత్స్యరాజు, వెంకట్ సాయి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రామకృష్ణ, సర్పంచ్ కిముడు రాంబాబు, ఎంపీటీసీ గబ్బాడి సన్యాసిదొర తదితరలు పాల్గొన్నారు.

అగ్ని బాధితులకు వంటపాత్రలు, సరకుల పంపిణీ



వంటపాత్రలు అందజేస్తున్న తహసీల్దారు

కొయ్యూరు: అంతాడ పంచాయతీ తాటిమానిపాలెంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులు ప్రభుత్వం అండగా నిలిచింది. కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం తహసీల్దారు గ్రామానికి వెళ్లి ఏడు కుటుంబాలకు అవసరమైన వంటపాత్రలు, నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. కొద్ది రోజుల కిందటే బాధితుల ఖాతాల్లో పరిహారం నగదు జమ చేసినట్టు రెవెన్యూ అధికారులు తెలిపారు. ప్రభుత్వ స్థలంలో ఏడు కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం చేసుందుకు వీలుగా సర్వే చేశారు. వీఆర్‌వోలు పండయ్య,సత్యనారాయణ, నాగరత్నం పాల్గొన్నారు.

బాలికలు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



బాలికలకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ సంతోష్‌కుమార్

వై.రామవరం: ప్రతీ బాలిక ఉన్నత చదువులు చదివి ఉన్నతశిఖరాలను అధిరోహించాలని స్థానిక ఎస్‌ఐ ఎం. సంతోష్‌కుమార్ అన్నారు. మండలంలోని యార్లగడ్డ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమపాఠశాలలో మంగళవారం ఎస్‌ఐ ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలకు తావు ఇవ్వవద్దన్నారు. మాయగాళ్ల మాటలు విని మంచి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని చెప్పారు. బాలికా సంరక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. ఎటువంటి సమస్య ఉన్నా నిర్భయంగా పాఠశాల హెచ్‌ఎం ద్వారా తమకు తెలియజేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్‌ఐ కె.రాంబాబు, మహిళా పోలీసు పాడియం దీప, హెచ్‌ఎం మద్దికొండ ఝాన్సీరాణి తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితుడికి ఎంపీ భర్త చేయూత



బాధితుడికి మందులు, నగదు అందజేస్తున్న శివప్రసాద్

చింతపల్లి: బ్రెయిన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న చంపాతి కొండబాబు అనే వ్యక్తికి మంగళవారం ఎంపీ మాధవి భర్త శివప్రసాద్ రూ.15 వేల విలువ గల మందులు, రూ.5 వేల నగదు అందజేశారు.ప్రతి నెలా ఉచితంగా మందులు అందజేస్తామని శివప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ సురేష్ పట్నాయక్, సభ్యులు లోకేష్, పృథ్వీ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

సొంత ఖర్చుతో గర్భిణులకు వైద్య పరీక్షలు



గర్భిణులను పరీక్షిస్తున్న వైద్యాధికారి

రోలుగుంట: బుచ్చింపేట పరిధి అర్ల, పాత లోసింగి, కొత్త లోసింగి తదితర గిరిజన గ్రామాల్లో వైద్యాధికారులు సునీత, శ్రీనివా సరాజు వైద్య సేవలు విస్తృతం చేశారు. దీనిలో భాగంగా శరభవరం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ముమ్మిన పార్వతి లోసింగి గ్రామానికి వెళ్లి ఇద్దరు గర్భిణులకు ప్రత్యేక సేవలందిస్తున్నారు. మరో నెలలో ప్రసవించనున్న వారిని సోమ, మంగళవారాలు ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయించారు. శిశువు ఆరోగ్య పరిస్థితి తెలుసుకునే భాగంగా వైద్యాధికారి సునీత తన సొంత నిధులతో నర్సీపట్నం ప్రైవేటు క్లినిక్‌లో స్కానింగ్ తీయించారు. వైద్యాధికారికి గర్భిణులతోపాటు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.